పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

• ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి: పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం విప్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా చింతామణి చెరువు కట్టపైన నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం విప్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కోరారు. పట్టణంలోని ప్రతి వార్డుల్లో మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు నిరంతరం చర్యలు చేపట్టాలని మురుగు కాలువల్లో, నీరు నిలువ ఉన్న చోట్ల దోమలు చేరకుండా బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. విష జ్వరాలు ప్రబలినపుడు ఆస్పత్రి వర్గాలు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

శ్రావణ మాసం మొదటి సోమవారం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, జెడ్పీ సీఈవో రఘువరన్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



ధర్మపురిలో మొక్కలు నాటుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వన మహోత్సవంలో భాగస్వామ్యం కావాలి

ధర్మపురి : వన మహోత్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి ఆదేశించారు. ధర్మపురిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో, కమలాపూర్ ప్రభుత్వ పాఠశాల, పెద్ద నక్కలపేట గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఎంపీవో నరేష్‌కుమార్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఊరూరా స్వచ్ఛదనం–పచ్చదనం

కోరుట్ల రూరల్: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ప్రారంభించారు. అయిలాపూర్‌లో మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో ఆనంద్‌కుమార్ పాల్గొని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, ఎంపీడీవో రామకృష్ణ, ఏవో నాగమణి, గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలో సోమవారం స్వచ్ఛదనం–పచ్చదనం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి కొత్త బస్టాండ్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛదనంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, కమిషనర్ బట్టు తిరుపతి, వైస్ చైర్మన్ పవన్, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

గురుకులంలో సౌకర్యాల కల్పనకు కృషి

• కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లిరూరల్: పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురుకుల పాఠశాల, వసతి గృహాలను సోమవారం ఆయన పరిశీలించారు.గురుకులానికి చెందిన ఓ విద్యార్థి మృతి చెందడం,మరో ఇద్దరు అస్వస్థతకు గురైన ఘటనకు గల కారణాలను ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.ఆ పక్కనే నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనాన్ని పరిశీలించిన ఆయన, విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ ప్రాంతంలో పాములు కనిపించాయా అని పదో తరగతి విద్యార్థులను అడగ్గా,వారు కనిపించాయని తెలిపారు. సౌకర్యాలు కల్పించేలా తాను చూసుకుంటానన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది ఉన్నతులు అయ్యారని,మీరంతా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే గురుకులంలోని పలు సమస్యలపై సిబ్బంది ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాయిరెడ్డి, రాజేశ్,సుమన్,తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గుంతలు పూడ్చిన కానిస్టేబుల్



గుంతలు పూడ్చివేస్తున్న కానిస్టేబుల్ సంతోష్

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం రఘురాములకోట ఎక్స్‌రోడ్ వద్ద జగిత్యాల–గొల్లపల్లి ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద గుంత ఏర్పడింది. దీంతో నిత్యం రోజుకో ప్రమాదం జరుగుతుండటంతో విషయం తెలుసుకున్న స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ విట్ట సంతోష్ తానే స్వయంగా ఇసుక, కంకర, సిమెంట్ తీసుకువచ్చి సోమవారం గుంతను పూడ్చివేశారు.

వైభవంగా సత్సంగ్ వార్షికోత్సవం

జగిత్యాల: శ్రీభక్తమార్కండేయ ఆలయంలో సత్సంగ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వేద పండితులు నంబి వేణుగోపాలచార్య కౌశిక ప్రవచనాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా శివముష్టి వ్రత ఉద్యాపనలు

కోరుట్ల: పట్టణంలోని జవహర్ రోడ్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో మొదటి శ్రావణ సోమవారం పురస్కరించుకుని మహిళలు శివముష్టి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితుడు పాలెపు రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో సామూహిక శివముష్టి వ్రతాలు, నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అల్లాడి ప్రవీణ్, చిద్రాల వినోద్, తాటికొండ ఆంజనేయులు, కంటాల భాస్కర్, బట్టు హరికృష్ణా, జిల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యాశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని ధరూర్‌క్యాంప్ డీసీఈబీ పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో అలింకో వైద్యులు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మంది విద్యార్థులకు చెవుడు, మూగ, అంధులు, చలన, మానసిక వివిధ రకాల వైకల్యం గల అంశాలలో పరీక్షలు నిర్వహించి పరికరాలకు ఎంపిక చేశారు. త్వరలోనే పరికరాలను ఉచితంగా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఐఈఆర్పీలు, రూరల్, అర్బన్ మండలాల ఎంఈవోలు, జిల్లా కో–ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

గురుకులం లైబ్రేరియన్ ఉద్యోగానికి యువతి ఎంపిక

మల్లాపూర్: మండల కేంద్రానికి చెందిన మేడి శృతి నిర్మల్ జిల్లా ముథోల్ గురుకుల పాఠశాలలో లైబ్రేరియన్ ఉద్యోగానికి ఎంపికైంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యక పరమేశ్వరీ ఆలయంలో సోమవారం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన శృతిని సన్మానించారు. వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేస్తూ శృతి ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తుల సంక్షేమానికి కృషి చేయాలి

మల్లాపూర్: గౌడ కులస్తుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం మల్లాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గౌడ కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్, మల్లాపూర్ గీత పారిశ్రామిక అధ్యక్షుడు ముద్దం శరత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడపాలి

మెట్‌పల్లి: పట్టణం నుంచి వేములవాడ, యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడపాలని కోరుతూ సుఖీభవ అర్గనైజేషన్ వ్యవస్థాపకులు బొక్కెనపల్లి నాగరాజు, నాంపల్లి గట్టయ్య సోమవారం ఆర్టీసీ డీఎం దేవరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే వేములవాడ, కామారెడ్డి మీదుగా హైదరాబాద్‌కు బస్సుల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛదనం–పచ్చదనం

జగిత్యాల/మెట్‌పల్లి/మెట్‌పల్లిరూరల్/రాయికల్/వెల్గటూర్/కథలాపూర్/ ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/సారంగాపూర్/మల్యాల/పెగడపల్లి/ అందరిభాగస్వామ్యంతోనే స్వచ్ఛదనం–పచ్చదనం ప్రారంభించుకున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. సోమవారం స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వినియోగంపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించి,ర్యాలీ తీశారు.

వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనంలో భాగంగా సోమవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు చేపట్టి పచ్చదనంపై అవగాహన కల్పించారు.

కథలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం స్వచ్ఛదనం- పచ్చదనం ర్యాలీలు అధికారులు, విద్యార్థులు నిర్వహించారు. గ్రామసభలు నిర్వహించారు.




జగిత్యాల, మెట్‌పల్లి పట్టణాల్లో ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్లు జ్యోతి, సుజాత

మల్లాపూర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ వీర్‌సింగ్ అన్నారు. సోమవారం మల్లాపూర్ లో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనం లో అందరూ పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి పట్టణ పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంపునకు ప్రజలు సహకరించాలని చైర్‌పర్సన్ రాణవేని సుజాత అన్నారు. పట్టణంలో సోమవారం చేపట్టిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

రాయికల్ పట్టణంతో పాటు, మండలంలోని 32 గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్,ఎంపీడీవో చిరంజీవి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండలంలోని గ్రామాల్లో పచ్చదనంతో పాటు పరిశుభ్రత పాటించాలని తహసీల్దార్, ప్రత్యేకాధికారి ప్రసాద్ అన్నారు. సోమవారం వర్షకొండలో ర్యాలీ నిర్వహించి, గ్రామసభ నిర్వహించారు. సారంగాపూర్, మల్యాల, పెగడపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంను అధికారులు ప్రారంభించారు.

తల్లిపాలతోనే రోగనిరోధక శక్తి

జగిత్యాల: తల్లిపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యంగా ఎదుగుతారని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. సోమవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మైనార్టీ కమిటీ హాల్‌లో తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళ ప్రసవం అయిన గంటలోపే వచ్చే ముర్రుపాలను శిశువులకు ఇవ్వడం వల్ల వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సహేరాబాను, అసియా సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: తల్లిపాలు ఎంతో ముఖ్యమని, పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టించాలని అంగన్‌వాడీ రూరల్ సూపర్‌వైజర్ లావణ్య అన్నారు. సోమవారం మండలంలోని తాటిపల్లి, చల్‌గల్ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

కోరుట్లరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని తక్కళ్లపెల్లి, భూషణరావుపేట, అంబారిపేట గ్రామాల్లో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యురాలు హిరణ్మయి, అంగన్‌వాడీ టీచర్లుపాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ లావణ్య

ధర్మపురి: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ఎంతో ఆరోగ్య ప్రదమైనదని ఎంపీవో నరేశ్ కుమార్ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పెద్ద నక్కలపేటలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రాయికల్: తల్లిపాలతోనే పిల్లల ఎదుగుదల ఉంటుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. మండలంలోని ఇటిక్యాలలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాలవారోత్సవాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని బతికెపల్లిలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, తల్లులకు వివరించారు. కార్యక్రమంలో సఖీ సెంటర్ శారద, రజిత, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యంత్రాలను లక్ష్మీపూర్‌కు తరలించండి

జగిత్యాలఅగ్రికల్చర్: కరీంనగర్‌లో మూతపడిన సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ యంత్ర పరికరాలను జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు తరలించాలని తెలంగాణ సీడ్ ప్రాసెస్ కార్పొరేషన్ చైర్మన్ సుంకెట అన్వేశ్ రెడ్డికి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రాజు, ఇంజినీర్ నరసింహారెడ్డిఉన్నారు.

ఎల్వోసీ అందజేత

రాయికల్: మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు నందనగిరి రవీందర్‌కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.75వేల విలువగల ఎల్వోసీని సోమవారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అందజేశారు.

సమాచారం..

నేటి ప్రజాదర్బార్ రద్దు

జగిత్యాల: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమం నేడు నిర్వహించడం లేదని, ప్రజలు గమనించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి తెలిపారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ వారం రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అందుబాటులో యూరియా

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి షాహిద్ అలీ తెలిపారు. కేంద్రంలో ప్రస్తుతం 308 యూరియా బస్తాలున్నాయన్నారు. యూరియా విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామని తెలిపారు. యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకార సంఘం సీఈవో తిరుపతి ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షిస్తున్నారు.

సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా లింగస్వామి గౌడ్

మల్లాపూర్: సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా బండి లింగస్వామిగౌడ్‌ను నియమాకం చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలో బండి లింగస్వామిగౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.గీత కార్మికులు, గౌడ కులస్తుల బలోపేతానికి కృషి చేయాలని కృషి చేయాలని సూచించారు.

గిరిజన సంఘం మండలాధ్యక్షుడిగా ప్రకాశ్‌నాయక్

కథలాపూర్: గిరిజన సంఘం మండల అధ్యక్షుడిగా కలిగోట తండాకు చెందిన ధరావత్ ప్రకాశ్‌నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం గిరిజనులు సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా బానోత్ గోపాల్‌నాయక్, సలహాదారులుగా లవుడ్యా దేవదాస్, ధరావత్ రాంసింగ్, లోక్యనాయక్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గసభ్యులను సంఘం సభ్యులు సన్మానించారు. సమావేశంలో మండలంలోని 9 గిరిజన తండాలకు చెందిన కులసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న చైన్ అప్పగింత

రాయికల్: మండలంలోని ధర్మాజీపేటకు చెందిన గుగ్లావత్ చిరంజీవి తన బంగారు చైన్‌ను ఆదివారం మండలంలోని కట్కాపూర్ వెన్నముద్దల గండిలో పోగొట్టుకున్నాడు. అది రాయికల్ పట్టణానికి చెందిన మోసీన్‌బాబాకు దొరికింది. పోలీస్‌స్టేషన్‌లో అప్పగించేందుకు ప్రయత్నించగా చిరంజీవి తన గొలుసు పోయిందని స్నేహితులకు చెప్పాడు. వారి ద్వారా విషయం తెలుసుకున్న మోసీన్‌బాబా సోమవారం నిజాయితీతో గొలుసును చిరంజీవికి అప్పగించారు. దీని విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. మోసీన్‌ను మైనార్టీ నాయకులు షాబీర్, ఖదీర్ అభినందించారు.

ఎమ్మెల్సీని కలిసిన ముస్లిం కమిటీ సభ్యులు

జగిత్యాల: ఇటీవల ముస్లిం కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన బారీ, కార్యవర్గం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కార్యవర్గాన్ని అభినందించారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ పరామర్శ

గొల్లపల్లి/సారంగాపూర్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బోయిని ప్రకాశం, బైరి రాజన్న, ద్యావనంది కాంతారావు, ముల్కల దుబ్బయ్య ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి పరామర్శించారు. తాటిచెట్టుపై నుంచి కింద పడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న పొన్నం భూమయ్య కుటుంబ సభ్యులకు మంజూరైన రూ. 1.60 లక్షల ఎల్వోసీని ఎమ్మెల్సీ అందజేశారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జగిత్యాల: అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. సోమవారం 17వ వార్డులో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, అంగన్‌వాడీ, స్కూల్ సెంటర్లలో సైతం పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేస్తేనే పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. వీరి వెంట కౌన్సిలర్ పద్మ, కమిషనర్ సమ్మయ్య ఉన్నారు.

కిడ్నాప్ వదంతులు నిజం కాదు

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని హజారీ కాలనీలో ఆదివారం ఓ బాలుడు కిడ్నాప్ చేశారని కొన్ని న్యూస్ ఛానల్స్‌లో వచ్చిన వార్తలు అసత్య ప్రచారమని, నిజం కాదని పట్టణ ఎస్సై తిరుపతి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని హజారీవాడలో బాలుడిని కిడ్నాప్ చేశారని వదంతులు వాస్తవం కాదని, వరంగల్‌కు చెందిన నవీన్ అనే వ్యక్తి గత కొద్దికాలంగా జగిత్యాల కొత్త బస్టాండ్‌లో ఖాళీ ప్లాస్టిక్ బాటిల్స్, పేపర్లు ఏరుకుంటూ జీవిస్తున్నాడు. హజారీ కాలనీలో ఓ మహిళ వైపు వెళ్తుండగా రూమాన్ అనే వ్యక్తి అనుమానంతో పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు అక్కడకు వెళ్లి అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా రూమాన్ అతను ఎలాంటి కిడ్నాప్‌కు పాల్పడలేదని చెప్పడంతో అతన్ని వదిలిపెట్టినట్లు తెలిపారు. అసత్యపు ప్రచారాలు చేయవద్దని ఆయన కోరారు.

కళాశాలకు టీవీ వితరణ

కోరుట్ల రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న అధ్యాపకులు కళాశాలకు 50 ఇంచుల టీవీని కళాశాలకు బహూకరించారు. అధ్యాపకులు జిందం రాజేశ్, సోమ సంతోష్ కుమార్, తోపారపు రమేశ్ బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్ గౌసుర్ రహమాన్,అధ్యాపకులు,సిబ్బందిఅభినందించారు.

ఒకరిపై చీటింగ్ కేసు నమోదు

మల్లాపూర్: మండలంలోని మొగిలిపేటకు చెందిన ఆకుల గంగాధర్‌పై సోమవారం చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. మొగిలిపేట్‌లో అక్రమంగా చిట్టీలు నడిపిస్తూ సభ్యులకు చెల్లించడం లేదని అదే గ్రామానికి చెందిన పెద్ద గంగారాం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆయన ఫిర్యాదు మేరకు గంగాధర్‌పై చీటింగ్ కేసు నమోదు చేశామని తెలిపారు.

క్లుప్తంగా

కుక్కలు, కోతుల బెడద తీర్చాలని కమిషనర్‌కు వినతి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

రాయికల్: పట్టణంలో కుక్కలు, కోతుల బెడద తీర్చాలని కోరుతూ సోమవారం కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కల బెడదతో పట్టణ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని, మున్సిపల్ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోకపోతే కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్‌రెడ్డి, మారంపల్లి సాయికుమార్, కన్నక మహేందర్, వడ్లకొండ మహేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీరాముల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాల భూమి కబ్జా చేసినవారిపై చర్యలు తీసుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న వడ్డెర కాలనీ వాసులు

కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామానికి అనుబంధంగా ఉండే వడ్డెరకాలనీలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిని కొందరు కబ్జా చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆ కాలనీ వాసులు సోమవారం తహసీల్దార్ ముంతాజిబొద్దీన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన భూమిని కబ్జా చేయడం దారుణమని మండిపడ్డారు. అంతకుముందు భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వడ్డెర కాలనీవాసులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించొద్దు

కథలాపూర్: గ్రామాల్లో పారిశుధ్య పనులపై కార్యదర్శులు నిర్లక్ష్యం చేయవద్దని కోరుట్ల డీఎల్పీవో శంకర్ అన్నారు. సోమవారం కథలాపూర్ మండలం తాండ్ర్యాల, కథలాపూర్, భూషణరావుపేట, ఊటపెల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వలు లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. డ్రెయినేజీల్లో చెత్త పేరుకుపోతే వెంటనే సిబ్బందితో తీయించాలన్నారు. ఆయన వెంట కార్యదర్శులు సాయినాథ్, ఆనంద్, గఫూర్ ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న మాజీ సర్పంచ్‌లు

గొల్లపల్లి : గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం పూర్తయి ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ పెండింగ్ బిల్లులు చెల్లించలేదని, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు మాజీ సర్పంచులు వినతిపత్రం సమర్పించారు. బిల్లులు రాకున్నా లక్షలాది రూపాయలు అప్పు చేసి అభివృద్ధి పనులు చేసామని, ఆరు నెలలు గడిచినా ఇప్పటికీ బిల్లులు చెల్లించక పోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేకుంటే ఆత్మహత్య శరణ్యమని అన్నారు. ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించాలని కోరారు.

లెజెండరీ అవార్డుకు ఎంపిక



రాయికల్: పట్టణానికి చెందిన గంగధరి సురేశ్ కోడి రామకృష్ణ లెజెండ్ అవార్డుకు సేవారంగంలో ఎంపిక చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షురాలు సరోజనమ్మ సోమవారం తెలిపారు. ఈనెల 10న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

రాయికల్: విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆడిటోరియంను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు, ఆటపాటలు ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్, ప్రిన్సిపాల్ బాలె శేఖర్, అకడమిక్ డైరెక్టర్ నిఖిల్ పాల్గొన్నారు.

జిమ్ పరికరాలకు మరమ్మతులేవి?

జగిత్యాలజోన్: జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిమ్ పరికరాలు చెడిపోయాయి. రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను అధికారులు మరమ్మతు చేయించడం లేదు.ఇప్పటికైనా అధికారులు స్పందించి జిమ్ పరికరాలు బాగు చేయాలని కోరుతున్నారు.



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346639